**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.13.08-2018.**

# కల్తీ ఆహార పదార్థాల తయారి కేంద్రంపై టాస్క్ ఫోర్స్ దాడి

**నగర పోలీస్ కమీషనర్స్ టాస్క్ ఫోర్సును మరింత బలోపేతం చేసి అసాంఘిక కార్యక్రమాలు, ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే వ్యాపారస్తుల పై గట్టి నిఘా మరియు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.**

**ఈ క్రమంలో ఈ రోజు ఏసిపి టాస్క్ ఫోర్స్ శ్రీ జి.రాజివ్ కుమార్ మరియు వారి సిబ్బందితో కలసి టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తపేట, కె.ఎల్.రావు నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీలోని ఆర్.కె.ప్రొడెక్ట్స్ బిల్డింగ్‌లో అక్రమంగా కల్తీ ఆహారం పదార్థాలు ప్యాకేట్స్ తయారు చేస్తున్న కేంద్రంపై దాడి చేసి సుమారు రూ.10 లక్షల విలువైన కల్తీ ఆహార పదార్థలను ఫుడ్ సేఫ్టీ, జి.ఎస్.టి, లీగల్ మెట్రాలజీ అధికారుల సమక్షంలో సీజ్ చేయడం జరిగింది.**

వివరాలలోకి వెళ్ళితే...ది.13.08.2018న విజయవాడ టాస్క్‌ఫోర్సువారికి రాబడిన సమాచారం మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తపేట, కె.ఎల్.రావు నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీలోని ఆర్.కె.ప్రొడెక్ట్స్ బిల్డింగ్‌లో అక్రమంగా కల్తీ ఆహారం పదార్థాలు ప్యాకేట్స్ తయారు చేస్తున్న తయారీ కేంద్రంపై దాడి చేయగా అక్కడ అధిక మొత్తంలో ఎటువంటి లైసెన్స్‌ను లేకుండా నిల్వ చేయబడి ఉన్న ఆహారపదార్థాల ప్యాకేట్స్‌ను కనుగొని వాటిని పరిశీలించగా ఆ ప్యాకెట్స్‌పై వేరు వేరు పేర్లతో ఉండి అవి కర్ణాటకా, సైబల్‌పూర్, కర్నూలు, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి తయారు చేసి నట్లుగా ప్యాకెట్స్‌పై ముద్రించ బడి ఉన్నాయి మరియు ఆర్.కె.ప్రొడెక్ట్స్ తరుపున విజయవాడ పరిసర ప్రాంతాలలో వేరు ప్రదేశాల నుండి ముద్రించి బడినట్లుగా ఆ ప్యాకెట్స్‌పై ఉన్నాయి. వాటిని టాస్క్‌ఫోర్సు ఏసిపి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారు సదరు ఆర్.కె.ప్రొడెక్ట్స్ ఓనరు అయిన ఒగ్గు మురళీ కృష్ణ(54)ను విచారించగా అతని వద్ద సదరు కేంద్రముకు సంబంధించి ఎటువంటి లైసెన్స్ లేకుండా వేరు వేరు పేర్లతో ప్యాకేట్స్‌ను తీసుకొని వచ్చి కల్తీ ఆహార పదార్థలను ప్యాక్ చేసి వాటిని సరఫరా చేస్తూ పిల్లల ఆరోగ్యం పాడు చేసేవిదంగా చేస్తున్న సదరు ఆర్.కె.ప్రొడెక్ట్స్ ఓనరు 1) ఒగ్గు మురళీకృష్ణ(54), 2) ఒగ్గు రాధా(49), 3) కక్కొల్లు వినోద్(32)లను అధుపులోకి తీసుకోవడం జరిగింది.

-- xx --